ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.09.2024 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో పశ్చిమ మధ్య దక్షిణ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్రూనే , సింగపూర్ దేశాల్లో రేపటి నుంచి మూడు రోజుల పాటు పర్యటిస్తారు.
3. దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఉదయం రికార్డు స్థాయిలో పాయింట్లు నమోదు చేశాయి.
4. పారిస్ పారాలింపిక్స్ లో పారా షట్లర్ తులసీమతి మురుగేశన్ మహిళల బాడ్మింటన్ పోటీలో ఫైనల్స్ కి చేరుకున్నారు.

**RAINS:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా ఏర్పడ్డ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ముఖ్యమంత్రులకు హామీ ఇచ్చారు . నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నూ ఫోన్లో సంభాషించి .. భారీ వర్షాలు వరదల వల్ల ఏర్పడ్డ పరిస్థితి గురించి చర్చించినట్లు అధికారులు తెలియచేశారు. నిన్న రోజంతా తెలంగాణలో హైదరాబాద్లో సహా అనేక ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురిశాయి. తెలంగాణలో ఈ వేళ అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు సెలవు ఇచ్చారు. ముందస్తు జాగ్రత్తగా ఈ చర్య తీసుకున్నట్లు హైదరాబాద్ కలెక్టర్ ప్రకటించారు . ఆంధ్రప్రదేశ్లో గత రెండు రోజుల్లో మునుపెన్నడూ లేని స్థాయిలో కురిసిన భారీ వర్షాల వల్ల విజయవాడతో సహా అనేక ప్రదేశాల్లో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది . రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మందికి పైగా ప్రజలను వర్షం వల్ల ఏర్పడ్డ పరిస్థితి నుంచి కాపాడారు. సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ వర్షం వరదల కారణంగా సాధారణ జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆందోళన వ్యక్తం చేస్తారు ముంపుకి గురైన ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారు ప్రభుత్వ రక్షణ దళాలను వెంటనే సంప్రదించాలని జాతీయ విపత్తు నిర్వహణ దళాన్ని పంపుతారని గవర్నర్ సూచించారు వర్షం

కారణంగా జరిగిన సంఘటనల్లో ప్రాణ నష్టం జరగడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన గవర్నర్ , కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఇలా ఉండగా, దేశంలో పశ్చిమ మధ్య దక్షిణ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. దేశంలో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి మహారాష్ట్రలోని మరాఠ్వాడ విదర్భాలో అనేక చోట్ల భారీ వర్షాలు కురవడంతో చత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో జయక్ వాడి ఆనకట్టలో 87% మేరకు నీటి మట్టం పెరిగి ప్రమాద సూచిక కు దగ్గర పడుతోంది. దీనివల్ల గోదావరి నదిలోకి మరింత వరద నీరు విడిచిపెట్టనున్నట్లు సేద్యపు నీటి శాఖ హెచ్చరిక జారీ చేస్తుంది. పరభని జిల్లాలో అనేక నదులు కాలువలు భారీ వర్షాల కారణంగా ఉప్పొంగుతున్నాయి నాందేడ్ పరభని రోడ్డుపై వరద నీరు ఉండిపోవడంతో రోడ్డు మూసివేసారు వరుసగా రెండో రోజున హింగోలి జిల్లాలో కూడా భారీ వర్షాల వల్ల కాయుధు నదిలో ఇతర జలాశయాల్లోనూ నీరు ఉప్పొంగి అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. జిల్లాలో కూడా నిరంతరయంగా వర్షం కురుస్తోంది. **NSD**

**PM BRUNEI SINGAPORE VISIT :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్రూనే సింగపూర్ దేశాల్లో రేపటి నుంచి మూడు రోజులపాటు పర్యటిస్తారు. న్యూఢిల్లీలో విలేకరులకు ఈ పర్యటన విశేషాలు తెలియజేస్తూ .. విదేశీ వ్యవహారాల తూర్పు కార్యదర్శి జయదీప్ మజుందర్ .. భారత ప్రధానమంత్రి ద్వైపాక్షిక పర్యటనలో బ్రూనే సందర్శించడం ఇదే మొదటిసారి అని చెప్పారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొల్పి 40 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఈ పర్యటన జరుగుతోంది. మన దేశం ఆక్ట్ ఈస్ట్ విధానాల్లోనూ హిందూ మహాసముద్రం పసిఫిక్ ప్రాంతానికి భారత్ దార్శనిక ప్రణాళికలోనూ బ్రూనే ముఖ్యమైన భాగస్వామి అని వివరించారు. తన పర్యటన రెండో భాగంలో ప్రధానమంత్రి ఈనెల 4, 5 తేదీల్లో సింగపూర్ సందర్శిస్తారు . దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత నరేంద్ర మోదీ సింగపూర్ వెడుతున్నారు. **NSD**

**EXTERNAL AFFAIRS MINISTRY :** బంగ్లాదేశ్ కు చెందిన ఆరుగురు విద్యార్థి నాయకులపై మన దేశం వీసా నిషేధం విధించిందని , వచ్చిన వార్తలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తిరస్కరించింది . భారత్ అటువంటి బ్యాన్ ఏది విధించలేద ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వర్గాలు స్పష్టం చేశాయి. బంగ్లాదేశ్ కి చెందిన ఆరుగురు విద్యార్థి నాయకులపై మన దేశం నిషేధం విధించిందని , కొన్ని మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. అదేవిధంగా కౌశల్ భారత్, కుశల్ భారత్ పథకం కింద 28 వేల రూపాయల వేతనంతో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులను నియమిస్తారని వచ్చిన వార్త కూడా నిజం కాదని సమాచార ప్రసార

మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు 1350 రూపాయల రుసుము చెల్లించాలన్న వార్తని మంత్రిత్వ శాఖ ఖండించింది. **NSD**

**GST COLLECTION :** ఆగస్టు మాసంలో వస్తు సేవల పన్ను వసూళ్లు లక్ష 75 వేల కోట్ల రూపాయల వద్ద నిలిచాయి. గత ఏడాది ఆగస్టు మాసంతో పోలిస్తే ఇది 10శాతం పెరుగుదలని ప్రభుత్వం తెలియజేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 30 వేల 862 కోట్ల రూపాయలు వసూలు చేయగా , రాష్ట్రాలు 38,411 కోట్ల రూపాయలు వసూలు చేశాయి. దిగుమతులు అంతర్రాష్ట్ర అమ్మకాలకు సంబంధించిన సమీకృత జిఎస్టి వసూళ్లు 93621 కోట్ల రూపాయల వద్ద నమోదైంది. దేశీయ లావాదేవీల్లో స్థూలంగా జిఎస్టి ఆదాయం 9.2% పెరిగి ₹1,25,000 కోట్ల వద్ద నమోదైంది. **NSD**

**SENSEX EARLY:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఉదయం లావాదేవీల్లో రికార్డు స్థాయిలో పాయింట్లు నమోదు చేశాయి. విదేశీ నిధులు అధిక మొత్తంలో రావడంతో సెన్సెక్స్ నిఫ్టీ రికార్డ్ స్థాయిలో పెరిగాయి. బొంబాయి స్టాక్ చేంజ్ సెన్సెక్స్ సూచి 360 పాయింట్లు పెరిగి కొత్త రికార్డు స్థాయిలో 82,725 పాయింట్ల వద్ద వేల లావాదేవీలు జరుపుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి నిఫ్టీ 98 పాయింట్లు పెరిగి అత్యధికంగా 25 వేల334 పాయింట్ల వద్ద ట్రేడింగ్ జరుపుతోంది. ఈక్విటీ మార్కెట్లు కూడా పెరుగుదల ధోరణి కనబరుస్తున్నాయి.

**BJP MEMBERSHIP :** భారతీయ జనతా పార్టీ ఇవాల్టి నుంచి సభ్యత్వ నమోదు డ్రైవ్ చేపడుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మో దీ తన సభ్యత్వం రెన్యువల్ సర్టిఫికె ట్ ను బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా చేతుల మీదుగా అందుకోవడంతో ఈ డ్రైవ్ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం పార్టీలో ఉన్న సభ్యులందరూ కూడా తమ సభ్యత్వాన్ని రెన్యు చేసుకోవలసి వస్తుంది . భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు , ఆరేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు డ్రైవ్ నిర్వహించాలి. నవంబర్ 10వ తేదీ వరకు వివిధ విడతలుగా ఈ డ్రైవ్ నిర్వహిస్తారు. మొదటి దశ సభ్యత్వ నమోదు సెప్టెంబర్ 25వ తేదీన ముగుస్తుంది. పార్టీలో చేరతలచిన వారు ఒక మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా లేదా పార్టీ వెబ్సైట్ లేదా ఇతర డిజిటల్ వేదికల ద్వారా పార్టీలో చేరవచ్చు. **NSD**

**KOLKATA PROTESTS**: కోల్ కత్తాలోని ఆర్జికర్ ఆసుపత్రిలో గత నెల ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన సంఘటన పట్ల నిరసనగా ప్రముఖ బెంగాలీ నటులు , చలన చిత్ర పరిశ్రమకు చెందిన ఇతర ప్రముఖులు నిన్న రాత్రి నుంచి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. హత్యకు గురైన డాక్టర్ కు న్యాయం

చేకూర్చాలంటూ వారు కాలే జీ కూడలి వద్ద మెగా ర్యాలీని ప్రారంభించారు. అపర్ణ సేన్ , స్వస్తిక ముఖర్జీ , సుదీప్త చక్రవర్తి, చైతి ఘోషాల్ సోహిని సర్కార్ మొదలైన ప్రముఖ దర్శకులు నటులు సెంట్రల్ అవెన్యూలో నిరసన ప్రదర్శన నిర్వహించి బాధిత డాక్టర్ కు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. **NSD**

**KASHI VEDIC MUSEUM**: వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక వేదిక్ 3D మ్యూజియంను ఏర్పాటు చేయనుంది . ప్రధానమంత్రి నరేంద్ర మో దీ పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో సంస్కృత విశ్వవిద్యాలయం ప్రధాన భవనంలో ఈ మ్యూజియం ఏర్పాటు అవుతుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ మ్యూజియంలో భారతీయ జ్యోతిష్య శాస్త్రం నక్షత్ర, ఖగోళ శాస్త్రం వేద సాహిత్యానికి సంబంధించి అనేక అంశలు చోటుచేసుకుంటాయి . నిన్న కాశీలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ విషయం ప్రకటించారు. 16 సంస్కారాలు 64 కళలు 18 విద్యాస్థానాలతో సహా వివిధ రకాల వైదిక సాహిత్యం పరిణామ క్రమం గురించి ఈ మ్యూజియంలో అంశాలు ఏర్పాటు చేస్తారని , భారతీయ మహర్షులు చేసిన కృషి వారి రచనలతో సహా శాస్త్రార్థ సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు ఒక వేదికగా ఏర్పాటు అవుతుందని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. **NSD**

**SL-NALLUR TEMPLE:** శ్రీలంకలోని చారిత్రాత్మక నల్లూరు కందస్వామి ఆలయంలో వార్షిక రథోత్సవానికి వేలాదిమంది భక్తులు హాజరవుతున్నారు. జాఫ్నాలో ఉన్న ఈ ఆలయంలో ప్రధాన ఉత్సవం అయిన తేర్ తిరువిలా సందర్భంగా భక్తులు పూలతో అలంకరించిన మురుగన్ రథాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి వచ్చిన భక్తులు జాఫ్నా వీధుల్లో రథం వెంట ఊరేగింపుగా నడిచి వెళుతున్నారు. 25 రోజులపాటు జరిగే వార్షిక నల్లూరు ఉత్సవంలో సంప్రదాయ సంగీత నృత్య కళారూపాల కార్యక్రమాలు కూడా జరుగుతాయి. అనేక తరాలుగా తమిళ సంతతికి చెందిన ప్రజలు ఈ ఉత్సవంలో సమైక్యంగా పాల్గొంటారు. **NSD**

**PARIS PARALYMPICS:** ప్యారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్ పోటీల్లో మన దేశానికి చెందిన పారా షట్లర్ తులసీమతి మురుగేశన్ మహిళల బాడ్మింటన్ SU-5 పోటీలో ఫైనల్స్ కి చేరుకున్నారు. మన దేశానికే చెందిన మనిషా రామ్ దాస్ పై తమిళనాడు టాప్ సీడ్ అయిన మురుగేశన్ , 23-21, 21-17 స్కోర్ తేడాతో గెలిచారు. ఫైనల్ లో ఆమె చైనా ప్రత్యర్థితో తలపడతారు. **NSD**

**PRIME MINISTER :** Prime Minister Narendra Modi has assured Andhra Pradesh and Telangana chief ministers of all possible help from the Centre to deal with the crisis following heavy rains in their states. Officials said, Mr Modi spoke to the two chief ministers -- N Chandrababu Naidu of Andhra Pradesh and A Revanth Reddy of Telangana -- over phone in the wake of heavy rains and floods. Heavy downpour continued to lash many parts of Telangana, including Hyderabad, yesterday. All primary and secondary schools have been closed today in Telangana. Hyderabad district collector announced the closure as a precautionary measure to ensure the safety of students. Unprecedented rainfall in the past two days in Andhra Pradesh has paralysed life at several places, especially in Vijayawada and vicinity, while 17,000 rain-affected people were evacuated from across the state.Andhra Pradesh Governor S. Abdul Nazeer has expressed concern over the heavy rain and floods causing disruption of normal life in Vijayawada and surrounding areas. He said those who are stuck in inundated areas should contact government authorities so that NDRF teams can be deployed to rescue them. The Governor expressed profound grief over the loss of lives due to rain-related incidents and offered his condolences to the bereaved family members. India Meteorological Department (IMD) has issued a warning for heavy to extremely heavy rainfall over Western, Central and Southern parts of the country. The IMD said that Vidarbha region is expected to witness extremely heavy rainfall today.

**EXTERNAL AFFAIRS MINISTRY :** External Affairs Ministry has debunked a fake report, claiming India has imposed a visa ban on six Bangladeshi student leaders. Sources in the External Affairs Ministry said, no such ban has been imposed by India. Certain media outlets had earlier reported that such a ban has been imposed on six student leaders of Bangladesh. In a similar incident of fake news, the Ministry of Information and Broadcasting has informed that reports claiming customer service representatives will be appointed under the Kaushal Bharat Kushal Bharat Yojana and an honorarium of 28 thousand rupees will be given to people are false. The ministry further denied the claim that a registration fee of one thousand 350 rupees will have to be paid before appointment.

**GST COLLECTION:** The Goods and Services Tax (GST) collections stood at 1.75 lakh crore rupees in the month of August, reflecting a 10 percent increase compared to 1.59 lakh crore rupees in the same month last year. Central government collected 30,862 crore rupees, while states collected states 38,411 crore rupees, before adjusting for refunds. The collection of Integrated GST (IGST) on imports and inter-state sales was at 93,621 crore rupees. The gross GST revenues from domestic transactions grew 9.2 percent to about rupee 1.25 lakh crore. Revenues from import of goods were up 12.1 percent to rupee 49,976 crore rupees, compared to the previous year’s figures. Net GST revenue till August was 8.07 lakh crore rupees, 10.2 percent higher than the previous year.

**BJP MEMBERSHIP :** BJP is set to start its membership drive from today. The drive will be launched with Prime Minister Narendra Modi getting the certificate for the renewal of his membership from BJP president Jagat Prakash Nadda. All existing members will need to renew their membership. According to BJP's constitution, membership drives are conducted afresh every five to six years. The drive will be held in phases from today till 10th November. The first phase of this membership drive will conclude on the 25th of September. Individuals can sign up through a missed call, or through the party’s website or other digital platforms.

**PM BRUNEI SINGAPORE VISIT :** Prime Minister Narendra Modi will embark on a three day visit to Brunei and Singapore tomorrow. Briefing media in New Delhi today, Secretary (East) Jaideep Mazumdar said this will be the first ever bilateral visit by an Indian Prime Minister to Brunei. The visit coincides with the 40th anniversary of establishment of diplomatic ties between India and Brunei.Mr Mazumdar said Brunei is an important partner in India’s ‘Act East’ Policy and its vision of Indo-

Pacific.On the second leg of his tour, Prime Minister will visit Singapore on 4th and 5th September. Prime Minister Modi is visiting Singapore after nearly six years.

**PARALYMPIC T MURUGESAN :** Indian para shuttler Thulasimathi Murugesan has advanced to the final of the Women's SU-5 badminton event, securing her place with a victory over compatriot Manisha Ramadass. Murugesan, the top seed from Tamil Nadu, triumphed with scores of 23-21, 21-17 in the semifinal on Sunday night. After this win, Murugesan has guaranteed herself at least a silver medal. She will face China's Yang Qiuxia in the final. Following her semifinal defeat, Ramadass will compete for the bronze medal against Denmark's Chathrine Rosengren.

**SL - NALLUR TEMPLE :** In Sri Lanka, the iconic Nallur Kandasamy temple in Jaffna has been drawing thousands of devotees for its annual chariot festival. The main festival 'ther thiruvizha' was celebrated yesterday with thousands of devotees pulling the intricately decorated chariot with the idol of Lord Murugan while chanting hymns. Devotees from across the world gathered at the temple to see the temple's primary deity Murugan paraded through the streets of Jaffna. The Nallur Kandaswamy Temple is a revered Hindu temple dedicated to Lord Murugan, the god of war and victory. The annual Nallur Festival which spans 25 days features traditional music, dance, and art forms passed down through generations. The festival serves as a unifying force, bringing together Tamil communities from various backgrounds.

**SENSEX EARLY :** Domestic benchmark equity indices, Sensex and Nifty, hit new all-time highs in early trade today, driven by strong foreign fund inflows. The 30-share BSE Sensex soared 360 points to reach a new record peak of 82,725 points during early trade. The NSE Nifty jumped 98 points to hit a fresh all-time peak of 25,334. Equity markets have been on a steady rise, fueled by growing hopes for a U.S. rate cut and renewed foreign fund inflows.

**KOLKATA PROTESTS**: Prominent Bengali actors and other personalities from the film industry took part in the overnight protests in Kolkata, demanding justice for a trainee doctor who was raped and murdered at RG Kar hospital last month. At a mega rally that kicked off in the city's College Square, actors and renowned personalities, including Aparna Sen, Swastika Mukherjee, Sudipta Chakraborty, Chaiti Ghosal, Sohini Sarkar and others, marched along Central Avenue, demanding justice for the trainee doctor.

**KASHI VEDIC MUSEUM :** Uttar Pradesh government will construct a Vedic-3D museum in Prime Minister Narendra Modi's parliamentary constituency Varanasi at the main building of the Sampurnanand Sanskrit University. The state of the art museum will be dedicated to Indian astrology, astronomy, and the Vedic literature. The chief minister made the announcement during his maiden visit to the university in Kashi yesterday.  The museum will showcase the evolution of Vedic literature, highlighting the 16 Sanskars, 64 arts, and 18 Vidya Sthans as well as contributions of Indian sages and serve as a platform to revive the tradition of 'Shastrartha'(spiritual discourse). The Chief Minister saw the rare manuscripts preserved in the historic Saraswati Bhawan, including the "Raas Panchadhyayi," Shrimad Bhagwat Gita, and Durgasaptashati, all inscribed with gold letters and adorned with gold artistry on special cloth. Currently the conservation work is being carried out in the university by the National Manuscript Mission with the backing of the Government of India. CM Yogi Adityanath also inspected the 234-year-old main building and called for the installation of Sanskrit signboards for all departments.